ఆంగ్రూ వీసీతో భేటీ

వీసీ సత్యనారాయణతో సమావేశమైన ఖోఖర్, సభ్యులు

జిల్లా పరిషత్తు(గుంటూరు): రాష్ట్రంలోని వ్యవసాయ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు, బోధన, మౌలిక వసతుల సదుపాయాలను పరిశీలించేందుకు వచ్చిన జాతీయ వ్యవసాయ విద్యా గుర్తింపు మండలి పీఅర్ కమిటీ సభ్యులు గురువారం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.వి.సత్యనారాయణతో సమావేశమయ్యారు. గుంటూరుకు సమీపంలోని లాంలో గల వర్సిటీ పరిపాలన భవన్‌ని కమిటీ ఛైర్మన్ కె. చారు. వీసీ సత్యనారాయణతో చర్చించారు. అన్ని కళాశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, ఐసీఏఆర్ నిబంధనలకు అనుగుణంగా బోధన సిబ్బందిని వివిధ పరిశోధన స్థానాల నుంచి సర్దు

అలరించిన సంకీర్తన గానం

గుంటూరు సాంస్కృతికం: స్థానిక ఆర్ అగ్రహారం కోనేరు వద్ద సాయిబాబా దేవాలయంలో గురువారం స్వరరాగసుధ సంస్థ ఆధ్వర్యంలో భక్తి సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. కె.వి.సాయిబాబా శర్మ బృందం ఆలపించిన భక్తి గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

నవభారత్‌నగర్: రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో చంద్రమౌళినగర్‌లోని భాష్యం పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన క్విజ్, స్పెల్ బీ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్లబ్ ప్రెసిడెంట్ పి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు జలమయం.. జనజీవనం అస్తవ్యస్తం

తాజా . స్టార్ హీరోకు నోటీసులు.. ఆసియా క్రీడలు.. భారత

జిల్లా పరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే : విభజిత గుంటూరు జిల్లా పరిషత్తు ప్రథమ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. గురువారంతో ఉమ్మడి జిల్లా పరిషత్తు పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో గుంటూరు నుంచి పల్నాడు, బాపట్ల జిల్లాపరిషత్తులు విడిపోయాయి. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో 6 నెలల కాలానికి గుంటూరు జడ్పీకి కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టనుండడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు.

★ మండల పరిషత్తుల పదవీ కాలం బుధవారం పూర్తవడంతో కలెక్టర్ 16 మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో వారు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్తుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను పర్యవేక్షించటం, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం వీరి ప్రధాన బాధ్యత.

బుచ్చయ్యతోటలో మురుగు..

మూడు వంతెనల మార్గంలో..

శ్రీకృష్ణదేవరాయనగర్‌లో కల్వర్టు వద్ద నిలిచిన నీరు

నాలను క్రమబద్ధీకరించారు. క్రిస్టియన్‌పేటలోని పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరటంతో వారు ఎగువ ప్రాంతాలను ఆశ్రయించారు. గాంధీబొమ్మ సెంటర్‌లో నీరు నిలిచిపోవడంతో బస్టాండు వైపు నుంచి వచ్చే వారు యాదవబజారు టంతో రెండు గంటలకు పైగా విద్యుత్ సరఫరా నిలిచింది. సంబంధిత అధికారులు వాటికి మరమ్మతులు చేపట్టారు. - న్యూస్‌టుడే, నెహ్రూనగర్, పట్నంబజారు, నగరపాలకసంస్థ, ఏటీ అగ్రహారం

అధ్వానంగా ఏలూరు బజారురోడ్డు

ఏటీ అగ్రహారంలో..

ఏటీ అగ్రహారం : పొంగిన పీకలవాగు

వంద శాతం ఈకేవైసీ చేయించాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : జిల్లాలో 2026-27 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు రైతుల పేర్లను ఈ-పంటలో 100 శాతం పంటల నమోదు, ఈకేవైసీ చేయించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ప్రొక్యూర్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ.. ఈ-పంట ద్వారా ధాన్యం రకం నమోదు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతికి సూచించారు. వర్షాల సమయానికి టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఏడీఎంకు స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న మాయిశ్చర్ మీటర్లను త్వరగా క్యాలిబ్రేషన్ చేయించాలని చెప్పారు. రైసు మిల్లులను తనిఖీ చేసి మిల్లు సామర్థ్యం, ఇతర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు చలపతిరావు ఆదర్శనీయులు

కార్యక్రమంలో లక్ష్మణరావు తదితరులు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే : టెలికాంనగర్ శ్రీశారద ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దిన పిట్టా చలపతిరావు ఆదర్శనీయులని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పేర్కొన్నారు. ఆయన నెలకొల్పిన ట్రస్టును కుటుంబ సభ్యులు ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. గురువారం టెలికాంనగర్ శారద స్కూల్‌లో పిట్టా చలపతిరావు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 2025-26 ఏడాదికి సంబంధించి 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల సభ నిర్వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి విద్య ప్రధానమైతే.. ఉపాధ్యాయుల పాత్రే కీలకమన్నారు. ఎంత పరిజ్ఞానం అభివృద్ధి చెందినా, రోబోట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లు వచ్చినా ఉపాధ్యాయులకు సాటిరావన్నారు. విద్యార్థుల కేంద్రీకృత విద్యాబోధన జరిగినప్పుడే మెరుగైన విద్యార్థులు తయారవుతారని పేర్కొన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులు అందజేయడం అభినందనీయమన్నారు. ట్రస్టీ ఛైర్మన్, శారద స్కూల్ డైరెక్టర్ పి.భారతివాణి, ప్రధాన కార్యదర్శి పి.దుర్గాప్రియ, కోశాధికారి ఎస్.విజయ, బి.మృదుకర్, సుబ్బారావు, కిషోర్, రాంబాబు, ప్రిన్సిపల్ దాసు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ సర్వే పూర్తికి ఆదేశాలు

మాట్లాడుతున్న కలెక్టర్ సాయికాంత్ వర్మ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : ఈ నెల 26వ తేదీ నాటికల్లా జిల్లాలో ఆర్‌అండ్‌ఆర్ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సీఆర్‌డీఏ పరిధిలో భూ సమీకరణ, ఇతర పనుల ప్రగతిపై కలెక్టర్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్‌అండ్‌ఆర్ సర్వే పూర్తి చేసి ప్రమరణకు వెళ్లాలన్నారు. భూ రికార్డుల పరమైన ఆధారాలు పక్కాగా ఉండడంతో పాటు నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. సబ్ డివిజన్‌ని అక్టోబరు 1కి పూర్తి చేయాలని సూచించారు. భూ సమీకరణలో ప్రతి వారం పురోగతి కనిపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఆర్‌డీఏ ఆదనపు కమిషనర్ ఎ.భార్గవ్‌తేజ, జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, గుంటూరు, తెనాలి ఆర్డీవోలు శ్రీనివాసరావు, శ్రీరమణి, సీఆర్‌డీఏ ఉప కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

యూట్యూబర్స్‌కు ప్రోత్సాహం

జిల్లా పరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : రాష్ట్ర పర్యాటక శాఖ ఔత్సాహిక యూట్యూబర్స్, యువతను ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమం చేపట్టిందని జిల్లా పర్యాటక అధికారి అద్దంకి శ్రీరమ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న పర్యాటక దినోత్సవం సందర్భంగా భారతీయ విద్యాభవన్, ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై 2 నిమిషాల లోపు తయారు చేసిన ఉత్తమ రీల్‌కు అవార్డు అందజేస్తామన్నారు. రీల్ చేసిన వారు 98482 36577 ఫోన్ నంబరుకు ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు వాట్సప్ చేయాలన్నారు. ఉత్తమ రీల్‌గా ఎంపికైన ఎంట్రీకి 27న గుంటూరు శిల్పారామంలో పురస్కారం అందజేస్తారని వివరించారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి

జిల్లా పరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జీడీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు.. జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవను కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జేసీని ఆయన కలిసి ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై చర్చించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ధాన్యం కొనుగోలులో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అగర్‌బత్తీల తయారీలో ఉచిత శిక్షణ

జిల్లాపరిషత్తు: అగర్‌బత్తీల తయారీలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ టి.సందీప్‌బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 5 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వయసు 19 నుంచి 50 సంవత్సరాల్లోపు ఉండాలి. శిక్షణా కాలంలో ఉచిత భోజన సదుపాయం, హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. వివరాలకు ఫోన్ 0863-2336912 నంబరులో సంప్రదించాలన్నారు.

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించడం ఎలా?
SEND "HI"
630 323 5744
for Free Pass
FREE SEMINAR
SEPTEMBER 27th SUNDAY
11 am, 3 pm, 7 pm
ATHIDHYAM GRAND
Function Hall
Beside Siva Theatre, Arundalpet
GUNTUR
KRISHNA KAILAS
703 280 4888
703 280 5888

బాలల రక్షణ బాధ్యత అధికారులదే

మాట్లాడుతున్న రాజు

జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: బాలలకు అవసరమైన సదుపాయాలు, రక్షణ కల్పించటం అధికారుల బాధ్యత అని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ ఏపీఎస్ఎస్ఎన్ రాజు అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిల్లో ఉన్న బాలల రక్షణ సమితులు మరింత చురుగ్గా పనిచేసేలా చూడాలన్నారు. 18 సంవత్సరాల్లోపు బాలలను ప్రమాదకర పరిశ్రమల్లో పని చేయకుండా నిరోధించాలన్నారు. కార్యక్రమంలో కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కేజీవీ పద్మలత, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనపై నివేదిక ఇవ్వండి

అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ సాయికాంత్‌వర్మ

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. సి.ఎస్.ఆర్ నిధులు రూ.5.27 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులపై గురువారం ఆయన జీజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అధికారులు, వివిధ విభాగాల అధిపతులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవనాల్లో చేపట్టాల్సిన మరమ్మతులు, సీలింగ్, విద్యుత్తు, మంచినీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై విభాగాల వారీగా అవసరాలు గుర్తించి నివేదించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక ఉండాలని సూచించారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, ట్రామాకేర్ తదితర విభాగాల్లో అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతులపై ప్రతిపాదించాలని పేర్కొన్నారు. అనంతరం రూ. 25 లక్షలతో చేపడుతున్న ప్లాస్టిక్ సర్జరీ వార్డు అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల నాణ్యతతో, లీకేజీలు లేకుండా చేపట్టాలని ఏపీఎంఎస్ఐడీసీ ఇంజినీర్లను ఆదేశించారు.

పారిశుద్ధ్యం మెరుగుపడాలి: ఆసుపత్రిలో పారిశుద్ధ్యం నిర్వహణపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే నెల రోజుల్లో పూర్తిగా మెరుగుపడాలని ఆదేశించారు. ఓపీ విభాగం, మరుగుదొడ్ల వద్ద పరిశుభ్రతలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని హెచ్చరించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

కృష్ణకుమార్ మరణం.. పారిశ్రామిక రంగానికి లోటు

నివాళులర్పిస్తున్న టీడీ జనార్దన్, ఎమ్మెల్యే మాధవి తదితరులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే : పారిశ్రామికవేత్త పావులూరి కృష్ణకుమార్ మృతి పారిశ్రామిక రంగానికి తీరని లోటు అని తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు టీడీ జనార్దన్, ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. ఎస్వీఎన్ కాలనీలోని గృహంలో కృష్ణకుమార్ చిత్రపటానికి వారు నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇటీవల భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొలుత ఎమ్మెల్యే మాధవి నివాసానికి వచ్చిన టీడీ జనార్దన్‌కు ఆమెతో పాటు తెదేపా నాయకులు గల్లా రామచంద్రరావు, కనపర్తి శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీరాం ప్రసాద్, కసుకుర్తి హనుమంతురావులు స్వాగతం పలికారు.

ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు,
గౌ॥ శ్రీ సింగంశెట్టి కోటేశ్వరరావు గారు
ది.25.09.2026 శుక్రవారం ఉదయం 9 గంటలకు కొరిటెపాడు ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ప్రమాణస్వీకారం చేయుచున్న శుభసందర్భంగా మీకు & మీ ప్యానల్ సభ్యులకుమా హృదయపూర్వక శుభాకాంక్షలు...
గౌ॥ శ్రీ సింగంశెట్టి కోటేశ్వరరావు గారు
ప్రెసిడెంట్: కొరిటెపాడు ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్
నిశ్శంకరరావు శ్రీష్మా
పద్మావతి లారీ ఆఫీస్ (పెటుకూరు)
9491222108

మా వాళ్లను కొట్టారు : అంబటి

జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఆందోళనలో పాల్గొనవచ్చా? నిజమైన టీచర్లైతే ఆందోళనలో పాల్గొంటారా? వారు టీచర్లు కాని టీచర్లు. క్రీడా కోటాలో దొంగ దారిలో తీసుకొచ్చారు. రౌడీలకు పోస్టులు ఇచ్చారు. లోకేశ్ దళం వారికి డీజేలు పెట్టించి డ్యాన్సులు చేయించింది. లోకేశ్ దళం, యువగళం మా వాళ్లను కొట్టాయి. పోలీసులే సాక్షులు. వారిపై మాత్రం కేసుల్లేవని వైకాపా నేత అంబటి రాంబాబు అన్నారు. లోకేశ్ చెప్పటంతో ఖాకీ బట్టలు వేసుకుని దౌర్జన్యం చేస్తున్న పోలీసులు కొందరు రౌడీల్లా వ్యవహరిస్తున్నారు. ఖాకీ బట్టలు వేసుకున్నందుకు మీకు సిగ్గుండాలి. మీకు లేదు. శరం లేదంటూ విమర్శించారు. గుంటూరులో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఎస్సీలో జరుగుతున్న తప్పిదాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయన్నారు. సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో శవాన్ని మాయం చేసిన డీజీపీ, కమిషనర్, ఏసీపీలు అరెస్ట్ కాక తప్పదన్నారు. కేసులు పెట్టేటప్పుడు చూసి పెట్టండి. లేకపోతే మీ ఉద్యోగాలు పోతాయని బెదిరించారు. ఉద్యమంలో పాల్గొంటే రౌడీషీట్లు తెరుస్తారని నిరుద్యోగులు తమతో రావటం లేదని అంబటి అన్నారు. 24న ఈడీ విచారణకు హాజరు కావాలని తనకు ఎలాంటి నోటీసు అందలేదన్న అంబటి.. వైకాపా నాయకుడు కాకుమాను రాజశేఖర్ హఠాన్మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారానికి వినతి

మంత్రి సవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హనుమంతరావు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే : రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావుకోరారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను గురువారం ఆయన, సంఘ నాయకులు కలిశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 30న నిర్వహించనున్న శంఖారావం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు. 23 సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర సంఘం నాయకులు గట్టి శ్రీనివాసరావు, రాజశేఖర్, అంగలకుదిటి సుశీల, శివమ్మ తదితరులు ఉన్నారు.

తెలుగు సాహిత్య రారాజు జాషువా

ఆనంద్ కుమార్‌ను సత్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

గుంటూరు సాంస్కృతికం: జాషువా.. తెలుగు సాహిత్య రారాజు అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. గురువారం కన్నావారి తోటలోని జాషువా విగ్రహం వద్ద జయంతి వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. మాదిగ జన సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆత్తోట జోసెఫ్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన అసమానతలను, అంటరానితనాన్ని రూపుమాపడానికి జాషువా తన కలాన్నే ఆయుధంగా మలిచారన్నారు. గబ్బిలం కావ్యం ద్వారా దళిత జాతి ఉద్ధరణకు ఈశ్వరునికి తన సందేశాన్ని పంపి విశ్వనరుడిగా ఖ్యాతి కెక్కారని వివరించారు. ప్రముఖ పద్య గాయకుడు ఆనంద్‌కుమార్‌ను అతిథులు, నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో మాదిగ జన సేవా సమితి రాష్ట్ర నాయకుడు దాసరి జాన్‌బాబు, సొపాటి రమేష్, పరంగి సత్యరాజు, బీసీ సంఘాల నాయకులు కొనిదే గోపీమోహన్‌కృష్ణ, గాయకులు చంద్రపాల్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్‌లోన్ సెంటర్ (RACPC), 26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004
అధీకృత అధికారి: ల్యాండ్ లైన్ నెం.0863-2337730, ఆస్తి తనిఖీ కొరకు: 96032 88555
APPENDIX – IV –A [SEE PROVISO TO RULE 8(6) R/W RULE 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: శ్రీమతి బండి జ్యోతి, భర్త : బండి శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం.F2, ఫ్రెండ్స్ ఎన్‌క్లేవ్, భాష్యం హాస్టల్ రోడ్, భాష్యం టైటానిక్ క్యాంపస్ దగ్గర, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034
డిమాండ్ నోటీసు తేది: 07.03.2026 బకాయి మొత్తం: తేది.07.03.2026 నాటికి రూ.17,15,747/-
(డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏదైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు : శ్రీమతి బండి జ్యోతి, భర్త: శ్రీనివాస రావు గారికి చెందిన ఆస్తి: గుంటూరు, గోరంట్ల, గొల్లవానిపాలెం రోడ్డు, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ఇంతకుముందు గోరంట్ల గ్రామ పంచాయతీ, డి నెం.471, విస్తీర్ణం ఎ. 11.33 సెంట్లులోని విస్తీర్ణం ఎ. 2.00 సెంట్లులోని విస్తీర్ణం 619.33 చ॥గ॥లులోని దక్షిణం వైపున ప్లాట్ నెం.24 నందు మొత్తం విస్తీర్ణం 501 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 30 చ॥గ॥లు స్థలంలోని 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.401 కలిగిన పవన్ రెసిడెన్సీ అను పేరుతో RCC భవనం నిర్మించబడినది. హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన ఆస్తి – 62'9", దక్షిణం: 33 అ॥ల వెడల్పు గల రోడ్డు – 71'9", పడమర: 33 అ॥ల వెడల్పు గల రోడ్డు – 62'9", ఉత్తరం: బేతంశెట్టి గారికి చెందిన ఆస్తి – 72'0".

పైన పేర్కొన్న హద్దుల యందు "పవన్ రెసిడెన్సీ" అను పేరుతో అపార్ట్‌మెంట్ 4వ అంతస్తులో నిర్మించబడిన ఏరియా 900 చ॥అ॥లులో ఫ్లాట్ నెం.401 కలదు. హద్దులు: (6వ బ్లాక్): తూర్పు: కారిడార్ & మెట్లు, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: లిఫ్ట్ మరియు ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.402 కు మధ్య శూన్యాకాశం.

ఈ హద్దుల యందు ఒక ఫ్లాట్ నెం.401 సాధారణ మరియు ఉమ్మడి హక్కులు మరియు సదుపాయాలు మరియు కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలదు. (రిజిస్టర్డ్ సేల్ సర్టిఫికేట్ డాక్యుమెంట్ నెం.899/2023, తేది.10.02.2023 ప్రకారం)

రిజర్వు ధర : రూ.14,58,000/- ధరావత్తు : రూ.1,45,800/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-
ఇ-వేలం తేది : 28.10.2026 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది.27.10.2026 వరకు అన్ని పనిదినములలో ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :
(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్‌ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
తేది: 22.09.2026, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కాటన్ అసోసియేషన్ మాజీ నేత మృతి

నాగేశ్వరరావు (పాత చిత్రం)

పట్టాభిపురం, న్యూస్‌టుడే : ఏపీ కాటన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ఎల్వీఆర్ సన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కార్యదర్శి కంది మళ్ల నాగేశ్వరరావు (75) గురువారం మృతి చెందారు. జేకేసీ కళాశాల రోడ్డులోని స్వగృహంలో ఆయన అనారోగ్యంతో కన్నుమూశారు. కాటన్ వ్యాపారంలోకి రాక ముందు ఆయన అధ్యాపకుడిగా పని చేశారు. తర్వాత పత్తి వ్యాపారంలోకి అడుగుపెట్టారు. ఏపీ కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఎల్వీఆర్ సన్స్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల మిత్రులు, కాటన్ అసోసియేషన్ నేతలు సంతాపం తెలిపారు.

డిమాండ్ల సాధనకు నిరసన

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : డిమాండ్ల సాధనలో భాగంగా యునైటెడ్ ఫోరం బ్యాంకు ఆఫ్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో ఉద్యోగులు మహా ధర్నా చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎస్‌బీఈఏ ప్రధాన కార్యదర్శి ఎల్.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వారానికి 5 రోజుల పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు వేతనాలను అమలు చేయడంలో వివక్ష తగదన్నారు. బ్యాంకు యూనియన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30వ తేదీల్లో ఉద్యోగులు సమ్మె చేస్తారని తెలిపారు. వర్షం కురుస్తున్నప్పటికీ ఉద్యోగులు గొడుగులు వేసుకుని ధర్నాలో పాల్గొని నిరసన తెలియజేశారు. ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ అధ్యక్షుడు ఆర్.నరేంద్రకుమార్, పీఎన్‌బీ ప్రధాన కార్యదర్శి నారయ్య, ఏఐబీఓసీ సంయుక్త ప్రధాన కార్యదర్శి జీవన్ సత్యప్రకాష్, గుంటూరు మాడ్యూల్ ఎస్‌బీఐ అధికారుల సంఘం ప్రాంతీయ ప్రధాన కార్యదర్శి కె.ఆర్.వి.జయకుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఎన్.రాజేష్ ఖన్నా, ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి కె.కోటిరెడ్డి పాల్గొన్నారు.

వాన నీటిలోనే ఉద్యోగ సంఘ నాయకుల ధర్నా

(c) eenadu